
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:7(2), July: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th July*
*Publication Date:30th July 2021*

DOI: http://ijmer.in.doi./2021/10.07.40.86

# ఉదాత్త  చారిత్రక ప్రేమ కావ్యం "కర్పూర వసంతరాయలు"

Dr. M. Ramesh Babu

Associate Professor, GDC Kukat Pally,Hyderabad, Telangana

**వ్యాస సంగ్రహం:** డా. సి.నారాయణరెడ్డి గారు రచించిన ఈ ఐదు ఆశ్వాసాల గేయకావ్యం 14వ శతాబ్దానికి చెందిన కొండవీడు రెడ్డి రాజుల కాలం నాటి చారిత్రక అంశాల ఆధారంగా రాయబడింది. ఈ కావ్యంలో ప్రధానంగా రాజైన కుమారగిరి రెడ్డి, ఆయన ఆస్థాన నర్తకి అయిన లకుమ మరియు రాజు గారి బావ, ప్రధాన మంత్రి, సేనాధిపతి ఐన కాటయ వేమారెడ్డి  పాత్రల చుట్టూ కథ అల్లుకుని ఉంటుంది. నాట్య కళాకారిణి అయిన లకుమ ను అమితంగా ప్రేమిస్తాడు. అయితే, రాజ్యం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు, లకుమ తన ప్రేమను త్యాగం చేసి రాజ్యాన్ని కాపాడటానికి సహాయం చేస్తుంది. ఇది ప్రేమ, త్యాగం, రాజనీతి వంటి అంశాల మేళవింపుతో సాగుతుంది.

Key words

1. కవి, కావ్య పరిచయం.
2. కావ్య నామౌచిత్యం.
3. ఆశ్వాసాలు – కథా గమనం.
4. పాత్రచిత్రణ.
5. ముగింపు.
6. ఉపయుక్త గ్రంథాలు.

## 1. కవి, కావ్య పరిచయం

ఎన్నో ప్రక్రియలలో ఎన్నో  రచనలు చేసిన డాక్టర్ సి నారాయణ రెడ్డి గారు ఈ విశిష్ట కథా  గేయ కావ్యాన్ని 1957లో రచించారు. దీనికన్నా ముందు తెలుగులో మొదటి కథా గేయ కావ్యం నాగార్జున సాగరం  అనే గేయ కావ్యాన్ని కూడా 1955 లో నారాయణ రెడ్డి గారు  రచించారు. తనకు పాతికేళ్ళ వయసులో ఉన్నప్పుడు ఈ కావ్యాన్ని రచించారు. ఇది మల్లంపల్లి సోమశేఖరశర్మ రాసిన "హిస్టరీ ఆఫ్ రెడ్డిస్ కింగ్డమ్స్"లో ఉన్న "కర్పూర వసంతరాయలు" గా కీర్తించబడ్డ కుమారగిరి రెడ్డి  యొక్క చరిత్ర  ఆధారంగా రూపొందించబడింది. ఈ  చారిత్రక ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకుని దాని చుట్టూ  అల్లిన అందమైన ప్రేమ కథ ఇది.  ఐదు ఆశ్వాసాల ఈ కావ్యములో  శృంగారమే ప్రధానమే ఐనా వ్యక్తి సుఖం కన్నా దేశ క్షేమమే ముఖ్యం అని ప్రతిపాదిస్తూ రచించిన ఉదాత్తకావ్యం ఇది.  దీనిలో కరుణ వీర రసాలను సమంగా సమంగా పోషించారు డాక్టర్ సి నారాయణ రెడ్డి గారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:7(2), July: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 4th July
Publication Date:30th July 2021
Cover Page
DOI: http://ijmer.in.doi./2021/10.07.40.86

2. కావ్య నామౌచిత్యం

ఈ కావ్య కథానాయకుడు కర్పూర వసంతరాయునిగా పిలువబడే కుమారగిరి రెడ్డి, కొండవీడు రాజధానిగా ఆంధ్రదేశాన్ని క్రీ.శ. 1386 నుండి 1402 వరకు పరిపాలించినవాడు. ఈయన ప్రతి యేటా వసంత ఋతువులో అంటే కొత్త సంవత్సరం రాగానే ఉత్సవాలు చేస్తుండేవాడు. వసంత కాలంలో చేసే ఉత్సవాలు కనుక వీటిని వసంతోత్సవాలు అని కూడా అనేవారు. వీటిని చైత్రశుద్ధ త్రయోదశి మొదలుగా తొమ్మిది రోజులు జరిపించేవాడు. ఆ తొమ్మిది రోజులు చేసే వసంతోత్సవాల్లో తనకు ఎంతో ఇష్టమైన కర్పూరం ప్రజలపై క్రుమ్మరించేవాడట. ఆ కర్పూర పరిమళా లలదుకున్న వెన్నెల రాత్రులలో ప్రజలు ఎంతో తన్మయత్వాన్ని పొందేవారు. వసంతోత్సవాలు జరిపే రాజుకు 'వసంత రాయ' అన్న బిరుదుతో పాటు కర్పూర మంటే అతనికి ఇష్టం కాబట్టి ఆ రాజును 'కర్పూర వసంత రాయలు" అన్న బిరుదుతో కూడా ప్రజలు ప్రేమతో పిలుచుకునేవారు

3. **ఆశ్వాసాలు – కథా గమనం**

**ప్రథమాశ్వాసంలో** కొండవీడులో జరిగిన వసంతోత్సవ వర్ణన, కొండవీటి ప్రజల ఆనందాతిరేకలు, ఆ పురవీధులలో కుమారగిరి రెడ్డి యొక్క ఆగమనం

"జయ జయ సమగ్రాంధ్ర

సర్వంసహా భార

సంభరణ శేషాహిరూపా !

జగనొబ్బగండ జయ,

జగరక్షపాల! జయ

జయ చెంచుమలచూరకారా!

అనవోత భూనాథ తనయా గ్రణీ!

పంటకుల పద్మ సంపద్యోమణీ!

జయ కొమరగిరి ధరావరదా!

జయ జయ వసంతరాడ్బిరుదా !

అంటూ ప్రజలు హర్షాతిరేఖలతో వసంతోత్సవాలలో రాజును కీర్తిస్తుండగా మొదలయ్యే ఈ కావ్య ప్రథమాశ్వాసం రాజు గారు రాణీ సమేతుడై రాజ పుర వీథులలో కోలాహలంగా ఊరేగింపుతో ఉత్సవాలలో పాల్గొంటాడు. చివరగా ఆ కోలాహలం నగరితోట లోకి

Cover Page

DOI: http://ijmer.in.doi./2021/10.07.40.86

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:7(2), July: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th July*
*Publication Date:30th July 2021*

ప్రవేశించడం, అక్కడ వసంతోత్సవం లో లకుమ నృత్యప్రదర్శనను తిలకించిన రాజు లకుమ అందానికి ఆమె నాట్యానికి ముగ్ధుడై మైమరిచి తన కంఠహారాన్ని లకుమ మెడలొ వేసి తన అభిమానాన్ని తెలియజేయగా లకుమ కూడా అంతే మురిసిపోతుంది.

**ఇక ద్వితీయ శ్వాసములో** కుమారగిరి మరియు లకుమల విరహాన్ని నారాయణ రెడ్డి గారు అద్భుతంగా వర్ణిస్తారు వసంతోత్సవం ముగించుకొని ఇంటికి చేరిన రాత్రి ఇటు కుమారగిరిలోను ఆటు లకుమ హృదయంలోనూ సాగిన ఆ విరహ వేదనను కవి వర్ణించిన తీరు అత్యద్భుతం చివరగా,

సకల కళాసంగమతీర్థము

లకుమ యనెడు మొన్నటి చిన్నది.

ఆమెను రాజనర్తకిగ చే

యగ నభిలాషము నాకున్నది.

అంటూ చివరగా లకుమను కాటయ వేముని తో సంప్రదించి రాజనర్తకిగా నియమించదలుస్తాడు కుమారగిరి రెడ్డి.

**తృతీయ శ్వాసములో** రాజనర్తకిగా నియమించబడ్డ లకుమ తో కుమారగిరి రెడ్డి క్షేత్ర పర్యటనకు బయల్దేరి ముందుగా అహోబిల క్షేత్రాన్ని ఆ తర్వాత భీమేశ్వర క్షేత్రమైన ద్రాక్ష నగరాన్ని దర్శిస్తాడు. అహోబిలం లోని అహోబిల నరసింహున్ని మరియు ఆ భీమేశ్వరుని సినారే గారు స్తుతించిన తీరు ప్రశంసనీయం.

"ద్వితీయ వైకుంఠ మ్మన

తేజరిల్లు అహోబల

క్షేత్రమ్మును స్థిరవసతిగ

స్వీకరించితివ దేవా?

రాక్షసువక్షమ్ము చీర్చి

రక్తము నెగజల్లు నిన్ను

సురలు మును లూబల

యని స్తుతించినారట దేవా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:7(2), July: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th July*
*Publication Date:30th July 2021*

DOI: http://ijmer.in.doi./2021/10.07.40.86

ఆమ్నాయమ్ములు నాలుగు

సాకృతులై నీ గుణమ్ము

లాలపించ ఈ గిరి వే

దాద్రిగ పేరొందెనంట.

నాకువలెనె మీకు వసం

తమ హోత్సవములు మనఃప్రి

యమ్ము లనుచు పురాణమ్ము

లాలపించినవి దేవా. ..... అంటూ సింహగిరి వచనాలో కృష్ణమాచార్యులు కీర్తించినట్లుగా ఆ అహోబల నృసింహున్ని,

"ఓ ప్రభూ! ఓ స్వయంభూ!

ఓంకారవేద్య శంభూ!

నీవున్న యీ దక్షవాటి

నిగమాంత మణితులాకోటి.

నీవున్న యీ దక్షవాటి

నిఖిలదైవత తీర్థకోటి.

కైలాసమునకు చొక్కంపు ప్రతిబింబ మిది

దక్షిణమ్మున సముద్గతమైన కాశి యిది.

ఆదిసతి యోగానలార్చి: పునీతమిది

సామిధేనీమంత్రసంగీత పూతమిది...... అంటూ భీమేశ్వరున్ని కీర్తిస్తాడు. ఈ పర్యటనలోనే లకుమా రాజు గారి మధ్య అనురాగం గాఢమౌతుంది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:7(2), July: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th July*
*Publication Date:30th July 2021*

DOI: http://ijmer.in.doi./2021/10.07.40.86

ఇచట రేడు లకుమను తన

హృదయపట్టమహిషిగా ప్రతిష్ఠించెను.

అచట రాణి కలలో శ య్యపై

పొరలిపొరలి నేలపై దొరలెను.

అంటూ తృతీయాశ్వాసాన్ని ముగిస్తాడు కవి.

చతుర్థాశ్వాసములో తన బావగారు మరియు రాజ్య సేనాధిపతి ఐన కాటయవేముడు తమ ప్రక్క రాజ్యాలైన విజయనగరము మరియు బహుమనీ సుల్తానులచే పొంచి ఉన్న ముప్పును వివరిస్తూ విజయనగర రాజ్యముపై యుద్ధమునకు ఆదేశమును అడుగుతాడు. కుమారగిరి రెడ్డి అనుమతి ఇస్తాడు కానీ ఆతని మది నిండా లకుమనే నిడి ఉంటుంది.

ఆమె సర్వాంగముల నైక్యమయ్యెను రాజు

ఆమె యెదపాన్పుపై అధివసించెను రాజు.

ఆమె ముఖముకురమ్ము

నందు తన మోము సరిచూచుకొను.

ఆమె కనుపాపలం

దలవోకగా కురులు దిద్దుకొను.

ఆమె అధరోష్ఠమ్ము

నందు తన రాగమ్ము చూచుకొను.

ఆమె కురులం దిరులు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:7(2), July: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th July*
*Publication Date:30th July 2021*

DOI: http://ijmer.in.doi./2021/10.07.40.86

అణగియుండుట చూచి మెచ్చుకొను. ... ఈ విధంగా రాజు బాధ్యతను మరిచి లకుమ అనే వేశ్యాలోలుడయ్యాడని ప్రజలు విమర్శలు చేసుకుంటుండగా కాటయవేముడు శతృవులపై విజయం తో రాజ్యానికి తిరిగి వస్తాడు. రాగానే ప్రభువును పాలన పట్ల అభ్యర్థించడమే కాక హెచ్చరిస్తాడు కూడా.

ఇక చివరిదైన **పంచమాశ్వాసములో** రాజుగారు విజయోత్సవాలలో ఉండగా లకుమ కాలు బెణికిందను వార్త రాజుకు తెలుస్తుంది. దీనితో రాజుగారు సభను వదిలి హుటాహుటిన లకుమ దగ్గరికి వెళ్తాడు.

'ఒక నర్తకికి కాల్బెణకుటేమి

ఎకిమీడు పర్వలెత్తుట యేమి!

ఒక చిన్న ఘటన జరుగుట యేమి

ఒడ్డలగమ్ము వీడుట యేమి!

సభకిది తిరస్కారము

సభ్యతకు సీత్కారము. ..... అంటూ ప్రజలు రాజును అసహ్యించుకోవడం, రాణి గారు తన బాధను కాటయవేమునితో చెప్పడం,చెప్పడం, ఆమె వేదనను రాజుకు విన్నవిద్దామని వేముడు లకుమ నివాసములో ఉన్న రాజు వద్దకు వెళ్ళడం, రాజుకు నీతిబోధ చేయడం, రాజు గారిలో మార్పు లేకపోవడం, రాణి గారు స్వయంగా లకుమ వద్దకు రావడంరావడం, రాణి గారి బాధను అర్థము చేసుకోన్న లకుమ, చివరగా రాజుగారి ముందు నృత్య పదర్శన చేస్తూ తన ఒడిలో ఉన్న బాకు తో పొడుచుకొని ఆత్మార్పణ చేసుకోవడం,

ఓ సఖీ! యేమందువో నీవు? ఇంకేమి?

వ్యష్టికన్నను దేశదృష్టియె గరిష్ఠమని.

అంటూ రాజు విలపించడం, చివరగా ఆ లకుమ త్యాగము ఆ కొండవీటి లో కర్పూర సువాసన వలె వ్యాపించిందంటూ

కొండవీటను పాదుకొన్నట్టి మట్టిలో

సైతమ్ము కర్పూరసౌరభమ్ములు వీచు.

చెప్పడంతో కావ్యం ముగుస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:7(2), July: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th July*
*Publication Date:30th July 2021*

DOI: http://ijmer.in.doi./2021/10.07.40.86

4. పాత్రచిత్రణ

ఈ కావ్యంలోని పాత్రల చిత్రణ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. కుమారగిరి రెడ్డిని గొప్ప పండితుడుగా, కళాపోషకుడిగా చూపించారు. ఆయన ప్రేమ, రాజనీతి, కర్తవ్య నిర్వహణ మధ్య సంఘర్షణ పడే వ్యక్తిగా కనిపిస్తారు. లకుమ ను అందమైన, ప్రతిభావంతురాలైన నర్తకిగా, అదే సమయంలో రాజ్యాన్ని కాపాడటానికి తన ప్రేమను త్యాగం చేసే ధైర్యవంతురాలిగా చిత్రీకరించారు. ఈ పాత్రల మధ్య ప్రేమ, విధి నిర్వహణ, సంఘర్షణ చుట్టూ కథ తిరుగుతుంది. ఈ కావ్యంలో వీరిద్దరి పాత్రలు చాలా బలంగా, మనసుకు హత్తుకునేలా ఉంటాయి.

5. **ముగింపు**: లకుమ యొక్క రక్తంతో తడిసిన కొండవీటి మట్టిలో సైతం కర్పూర సౌరభమే వేస్తుంది ఆమె కొండవీటి ప్రభువైన వసంత రాయలు తమ పరస్పర ప్రేమ జీవితాన్ని ఆరని కర్పూర జ్యోతిగా వెలిగించారు కాబట్టి కర్పూర వసంత రాయల తనువు ఆత్మ ఆమెలో లీనమైపోయాయి.

6. ఉపయుక్త గ్రంథాలు.

1. కర్పూర వసంత రాయలు – కావ్య పరిచయం
   ఆచంట జానకిరామ్మ్ 1995 ప్రచురణ
2. కర్పూర వసంత రాయలు – కథా, కళా ఋుంకృతులు
   అనుమాండ్ల భూమయ్య జూలై, 2000 ప్రచురణ